
2

రామన్నపేట విద్యుత్ సబ్ స్టేషన్ ముందు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 10-8-2026 | www.prajajyothinews.com | పేజీలు : 8

# 'చేయూత' నిరీక్షణకు తెరపడేనా..?



నల్గొండ : వృద్ధులు, ఇతర బాధితులకు ఆర్థిక భరోసానిచ్చే చేయూత పింఛన్ల పంపిణీకి సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బడుగు బలహీన వర్గాలకు కాస్త భరోసాగా నిలిచే చేయూత పింఛన్ల కోసం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎంతోమంది అర్హులు ఎదురుచూస్తున్నారు. తాజాగా పంద్రాగస్టు నుంచి కొత్త పింఛన్ల పంపిణీకి కసరత్తు ప్రారంభించడంతో మళ్లీ ఆశలు చిగురించాయి. నాలుగేళ్లుగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్న వారి నిరీక్షణకు తెరపడుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే చేయూత పథకంలో అసలైన లబ్ధిదారులను గుర్తించేందుకు సజీవ నిర్ధారణ సర్వే చేశారు. ఇందులో 9 వేల మంది వరకు అనర్హులను గుర్తించినట్లు తెలుస్తోంది. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకునే అవసరం లేదని పేర్కొంటూనే తమ దరఖాస్తులు ఉన్నాయో లేదో పంచాయతీ కార్యదర్శుల వద్ద ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది.



# వైభవంగా వరుణ యాగం ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

-సీఎం పర్యటన నేపథ్యంలో ఎస్పీ పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- నాగార్జునసాగర్ కృష్ణా నది ఒడ్డున ఘనంగా వరుణ యాగం



**నిడమనూరు,ఆగస్టు 9(ప్రజాజ్యోతి)ః** రాష్ట్ర ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ విజయ్ విహార్ ఆవరణలోని కృష్ణా నది ఒడ్డున నిర్వహించనున్న ప్రతిష్టాత్మక వరుణ యాగానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు.ఆదివారం ఆయన జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ తో కలిసి వరుణ యాగం ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి పర్యవేక్షించారు .ఈ సందర్భంగా ముందుగా బీసీ సంక్షేమ హాస్టల్ ఆవరణలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌ను వారు పరిశీలించారు. అనంతరం విజయవిహార్ వెనుక వైపు కృష్ణా నది ఒడ్డున నిర్మించినయాగశాల

మిగతా 4లో...

# నాగార్జునసాగర్ వైభవంగా బోనాల పండుగ



3 లో..

# ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారికీ ప్రత్యేక పూజలు

**-నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి-పైలాన్ కాలనీలో ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు- భక్తిశ్రద్ధలతో వైభవంగా సాగిన బోనాల ఊరేగింపు**





**నిడమనూరు,ఆగస్టు 9 (ప్రజాజ్యోతి):** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో స్థానిక నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారి దేవాలయాన్ని దర్శించు కున్న ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి,ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు సమర్పించారు.అనంతరం నిర్వహించిన బోనాల ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని,అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.సంప్రదాయబద్ధంగా జరిగే ఇలాంటి పండుగలు మన సంస్కృతికి ప్రతీక అని,అందరూ కలిసికట్టుగా వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,నందికొండ వైస్ చైర్మన్,గౌడవర్తి రాజాప్రసాద్,9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,నందికొండ చైర్మన్ సలహాదారులు,సుమన్, ఆలయ కమిటీ చైర్మన్,కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులుయువజన నాయకులు,సోషల్ మీడియా సభ్యులు పట్టణ ప్రజలు ,మహిళలు ,పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కేక్ కటింగ్




**నూతనకల్..ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. దేశ రాజకీయాలలో యువత కీలకమని కాంగ్రెస్ పార్టీ గుర్తించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి దరిపెల్లి వీరన్న నకిరేకంటి వెంకన్న ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి బండపల్లి సాగర్ చురుకంటి చంద్రారెడ్డి ఇరుగు కిరణ్ మద్దెల సురేందర్ బొడ్డుపల్లి అంజయ్య బంటు క్రాంతి కొరివి గంగయ్య బుల్లెద్దు నాగయ్య తదితరున్నారు.

# రామన్నపేట విద్యుత్ సబ్ స్టేషన్ ముందు బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

**-24 గంటల త్రీఫేస్ కరెంట్ ఇవ్వాలని డిమాండ్**



**రామన్నపేట ఆగస్టు 9 ( ప్రజా జ్యోతి.):** యాదాద్రి భువనగిరి జిల్లారామన్నపేట మండల కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్ ముందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ధర్నా నిర్వహించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ రైతులకు ఇవ్వాల్సిన త్రీఫేస్ కరెంటు 24 గంటలు కాకుండా 10 గంటలు ఇస్తూ రైతులను చాలా ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుంది అదేవిధంగా లో వోల్టేజి సమస్యలతో స్టార్టర్లు మోటర్లు కాలిపోవడం జరుగుతుంది దీనితో రైతులు తీవ్ర నష్టం జరుగుతుంది ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల బాధలను అర్థం చేసుకొని నాణ్యమైన విద్యుత్తును అందించి రైతులకు సరిపడా త్రీఫేస్ కరెంటు సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బందెల రాములు, పోషబోయిన మల్లేశం, సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్, మాజీ ఎంపీటీసీలు సర్పంచులు రేఖ యాదయ్య, పున్న వెంకటేశం, ఎండి అమీర్ ,జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం ,బద్దుల రమేష్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి ,కోనూరు ముత్తయ్య, కోళ్ల కిషన్, ఆవుల నరేందర్, చిన్నపాక శ్రీనివాస్ ,బొడ్డు అల్లయ్య ,చొప్పరి నరసింహ ,తాళ్ల క్రాంతి కుమార్, బండ శ్రీనివాస్ రెడ్డి, మామిళ్ల అశోక్ ,గంగుల రాఘవరెడ్డి, నక్క నరేందర్, బుర్ర శ్రీశైలం, ఎండి అజాజ్ ఖాన్, ఆవుల శ్రీధర్, బొడ్డుపల్లి రాజు ,గర్దాస్ కరుణాకర్, వంగాల యాదయ్య, జెల్ల శ్రీను ,కందగట్ల శ్రీను ,మామిళ్ళ కుమార్ ,మామిడి పద్మా రెడ్డి ,మేడి కృష్ణ ,కోనూరు ఆంజనేయులు ,అంతటి మల్లేశం, నీరుడు కల్లూరి నరేష్, సురేష్, గోవు రమేష్, గణేష్ ,కొమ్ముగోని రమేష్ ,గరుశ్రీకాంత్ ,సంగిశెట్టి శివాజీ ,ఎండి ఆరిఫ్, బిక్షం ,ఐలయ్య ,పాపయ్య, అంజయ్య, యాదయ్య ,ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఆషాఢ మాసం సారే సమర్పణ



**మఠంపల్లి ఆగస్టు 9 (ప్రజాజ్యోతి):** మఠంపల్లి మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గమ్మ దేవి ఆలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతకు ఆషాఢ మాసం సందర్భంగా సారె సమర్పణ కార్యక్రమాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు, చీర, సారె, పూలు, పండ్లు, గాజులు తదితరాలను భక్తులు సమర్పించారు.అనంతరం ఆలయంలో శ్రీ లలితా సహస్రనామ పారాయణం, కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కందె వెంకటేశ్వర్లు, సంఘ సభ్యులు, శ్రీ వాసవి మహిళా సంఘం అధ్యక్షురాలు కుక్కడపు కవిత, ఉపాధ్యక్షురాలు వస్తేపల్లి సరిత, ప్రధాన కార్యదర్శి వెచ్చ మధుపావని, కార్యదర్శి వెచ్చ అనురాధ, మహిళా సంఘం సభ్యులు, ఆర్యవైశ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.ద

# ఆగస్టు 16న పెద్దిరాజు పెద్దమ్మ బోనాల పండుగ



**నార్కట్ పల్లి ఆగస్టు 9 (ప్రజాజ్యోతి):** నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం కొండపాక నీగూడెం గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవం శ్రీ పెద్దిరాజు, పెద్దమ్మ, ముత్యాలమ్మ పండుగను ఆగస్టు 16న నిర్వహించినట్లు పెద్ద గొల్ల కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్, సారె గొల్ల దాసరి కృష్ణ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్, దాసరి మల్లేష్ యాదవ్, తిరుగుడు మాలింగం, నాగేష్ యాదవ్, కొమ్మనబోయిన రవి, తిరుగుడు యాదయ్యా నరసింహ, గుండెబోయిన శంకర్, వార్డ్ మెంబర్ మల్లేష్ యాదవ్, రామలింగయ్య, సతీష్, మల్లేష్ యాదవ్, దాసరి శివరాజ్, కొమ్మనబోయిన పరమేష్, గోపాల్, అర్జున్, జనార్దన్, శివ పాల్గొన్నారు.

# శ్రీ విఘ్నేశ్వర యూత్ అధ్యక్షునిగా పిట్టల మహేష్



**నూతనకల్.. ఆగస్టు 09 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని శ్రీ విఘ్నేశ్వర యూత్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పిట్టల మహేష్ ఉపాధ్యక్షుడిగా ఎండ్లపల్లి మహేందర్ కార్యదర్శిగా ముత్యం మహేష్ కోశాధికారిగా దానబోయిన గణేష్ గౌరవ అధ్యక్షులుగా పిట్టల ఉపేందర్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తమ ఎన్నికలకు సహకరించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సామాజిక బాధ్యతతో ఉచిత వైద్య సేవలు - డాక్టర్ రోహిత్ మీసా

**- శ్రీలేఖ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**



**చింతలపాలెం, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శ్రీలేఖ హాస్పిటల్ కోదాడ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు డాక్టర్ రోహిత్ మీసా, స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీలేఖ కూరపాటి 150 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి బీపీ, షుగర్, ఈసీజీ తదితర పరీక్షలను నిర్వహించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి తగిన సూచనలు, సలహాలు అందించడంతో పాటు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. మహిళలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలపై డాక్టర్ శ్రీలేఖ కూరపాటి ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిత్ మీసా మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు ప్రతి ఒక్కరికీ సులభంగా అందుబాటులో ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యులుగా తమ వంతు బాధ్యతను నిర్వర్తించేందుకు ప్రతి నెల రెండు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రజలు శ్రీలేఖ హాస్పిటల్ కోదాడ యాజమాన్యానికి, వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఒక్క గ్రామానికేనా ఇందిరమ్మ ఇళ్లు ఎందుకు

**- ఇంకా ఎన్నేళ్లు మిగతా గ్రామాల పేద ప్రజల ఎదురుచూపులు**



**సమగ్ర సర్వే నిర్వహించి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలి:** మండలంలో ఒక్క గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ప్రజా ప్రభుత్వం మరి మిగతా 15 గ్రామాల పేద ప్రజల పరిస్థితి ఏమిటని కాంగ్రెస్ ప్రభుత్వం పై బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు వీరబాబు యాదవ్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగాబిజెపిమండలపార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూమండలంలోని ప్రతి గ్రామంలో ఇల్లు లేని అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు వీరబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగిత రాంచంద్రపురం గ్రామాన్ని మాత్రమే పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇళ్లు కేటాయించడం వల్ల మిగతా గ్రామాల్లోని అర్హులైనపేదలకుఅన్యాయంజరుగుతోందన్నారు.ప్రతిగ్రామంలోసర్వేచేయాలిమండలంలోని అన్ని గ్రామాల్లో సమగ్ర సర్వే నిర్వహించి ఇల్లు లేని కుటుంబాలను గుర్తించాలని వీరబాబు కోరారు. అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను మంజూరు చేయాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపికగ్రామాల వారీగా అర్హుల జాబితాలను బహిరంగంగా ప్రకటించి, పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఒకే గ్రామానికి పరిమితం చేయకుండా మండలంలోని అన్ని గ్రామాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.ఆందోళనకు సిద్ధంఇల్లు లేని ప్రతి అర్హత కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చే బాధ్యత ప్రభుత్వంపై ఉందని వీరబాబు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని గ్రామాల్లో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయకపోతే పేదల తరఫున బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## నాగార్జునసాగర్ వైభవంగా బోనాల పండుగ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

**-అమ్మవార్లను దర్శించుకున్న**





**నిడమనూరు,ఆగస్టు 9(ప్రజాజ్యోతి):** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీ మరియు పైలాల్ ప్రాంతాలలో బోనాల పండుగ వేడుకలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో,వైభవంగా జరిగాయి.ఈ పవిత్ర బోనాల పండగ సందర్భాన్ని పురస్కరించుకొని నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ హిల్ కాలనీ ముత్యాలమ్మ తల్లి,కాళికా దేవి,పైలాన్ కాలనీలోని పోచమ్మ తల్లి అమ్మవార్లను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి,రాష్ట్ర ప్రజలు,సాగర్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు,బోనాల పండుగను ప్రజలంతా శాంతియుతంగా,పండుగ వాతావరణంలో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చెన్ను సుందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రమేష్ జీ,పమ్మి జనార్ధన్ రెడ్డి,బత్తుల సతీష్,మహమ్మద్ గని,విజయ్,బత్తుల శేఖర్, కోదా విజయ్,అర్జున్,మంద శాంత కుమారి,శ్రీకాంత్ చిన్న,వడ్డే సతీష్ రెడ్డి,నడ్డి బాలరాజు,లకుమాల మధు,లకుమాల లింగయ్య, కారంపూడి రాజు తదితరులు పాల్గొన్నారు.



## వరసిద్ధి వినాయక ఆలయ పాలకమండలి ఎన్నిక

**- నూతన అధ్యక్షుడిగా రవ్వ సంతోష్‌కుమార్- భక్తులకు మెరుగైన వసతులే లక్ష్యం**

**చౌటుప్పల్, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):** కొయ్యలగూడెంలోని శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.దేవాలయ కమిటీ అధ్యక్షుడిగా రవ్వ సంతోష్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా ఏలే మురళి, సూరకంటి మోహన్‌రెడ్డి, కొయ్యడి స్వామిగౌడ్, అల్మాస్‌పేట గౌతమ్, రాసాల నర్సింహ, దికొండ ఉదయ్‌కిరణ్ పూజారిగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రవ్వ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన గ్రామ పెద్దలకు, భక్తులకు, కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఆలయ సమగ్ర అభివృద్ధికి శక్తుసారంగా కృషి చేస్తానని, స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు మెరుగైన



సౌకర్యాలు కల్పించే దిశగా పాలకమండలి సమష్టిగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావం.. ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి

**- దండు మల్కాపూర్‌లో రైతు అవగాహన సదస్సు- తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలి**

**- జిల్లా వ్యవసాయ అధికారి పీవీ రమణారెడ్డి**




**చౌటుప్పల్ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):** ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున, రైతులు నీటి అవసరం ఎక్కువగా ఉండే పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పీవీ రమణారెడ్డి సూచించారు. మండల పరిధిలోని దండు మల్కాపూర్ గ్రామంలో పంటల వైవిధ్యీకరణ, ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు అధీకృత విత్తనాలను మాత్రమే వినియోగించాలని, నేల పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడాలని తెలిపారు. నీటి పొదుపు పద్ధతులను పాటించడం ద్వారా పంట నష్టాలను సమర్థంగా తగ్గించుకోవచ్చని వివరించారు. సదస్సులో పంటల ఎంపిక, సాగు పద్ధతులు, ప్రభుత్వ పథకాలపై రైతులు అడిగిన సందేహాలను వ్యవసాయ శాఖ అధికారులు నివృత్తి చేశారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా అధికారులు ఇచ్చే సూచనలను పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిర్కటి నిరంజన్‌గౌడ్, చౌటుప్పల్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, పాలక మండలి సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వరుణ యాగం ఏర్పాట్లు పూర్తి:జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**-సీఎం పర్యటన నేపథ్యంలో ఎస్పీ పటిష్ట భద్రతా ఏర్పాట్లు -నాగార్జునసాగర్ కృష్ణా నది ఒడ్డున ఘనంగా వరుణ యాగం**





**నిడమనూరు,ఆగస్టు 9(ప్రజాజ్యోతి)ః** రాష్ట్ర ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ విజయ్ విహార్ ఆవరణలోని కృష్ణా నది ఒడ్డున నిర్వహించనున్న ప్రతిష్టాత్మక వరుణ యాగానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు.ఆదివారం ఆయన జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ తో కలిసి వరుణ యాగం ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి పర్యవేక్షించారు .ఈ సందర్భంగా ముందుగా బీసీ సంక్షేమ హాస్టల్ ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను వారు పరిశీలించారు. అనంతరం విజయవిహార్ వెనుక వైపు కృష్ణా నది ఒడ్డున నిర్మించినయాగశాల హోమ గుండాలను తనిఖీ చేశారు.ఈ యాగంలో పాల్గొనే 108 మంది రుత్వికులకుఅవసరమైనఆసనాలు,యాగసామాగ్రి,పగోడాలు,బ్యారికేడ్లు,ఎల్ఈడీస్క్రీన్లు,పబ్లిక్అడ్రస్‌సిస్టమ్‌నుపరిశీలించి,ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు.యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వరుణ యాగం సోమవారం తెల్లవారుజామున 4:00 గంటలకు ప్రారంభమై సాయంత్రం 3:20 గంటలకు ముగుస్తుందని కలెక్టర్ తెలిపారు.రాష్ట్రముఖ్యమంత్రితోపాటుమంత్రులు,ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరుకానున్న నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.ప్రజలు యాగాన్ని వీక్షించేందుకు ప్రాంగణంలో ఎల్ఈడీ స్క్రీన్లను, విజయ్ విహార్ ఆవరణలో ప్రత్యేకంగా ప్రవచనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వరుణ యాగ ఏర్పాట్లను నాగార్జునసాగర్ శాసనసభ్యులుకుందూరుజయవీర్ రెడ్డి పరిశీలించి,అధికారులకు తగు సూచనలు అందజేశారు.ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ పోలీస్ బందోబస్తును సమీక్షించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, విజయ్ విహార్‌లోకి ప్రవేశ పాసులు ఉన్నవారినే అనుమతించాలని ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్ర దేవాదాయ కమిషనర్ హనుమంత రావు కూడా యాగ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి,మిర్యాలగూడ ఆర్డీఓ రమణారెడ్డితో పాటు రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు యాగం తిలకించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా,ప్రజలు ,మీడియా కోసం ప్రత్యేక గ్యాలరీలు,ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసి యాగ క్రతువు అందరికీ స్పష్టంగా కనిపించేలా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు పూర్తి చేసింది.

# గిరిజనుల ఆత్మగౌరవానికి కాంగ్రెస్ పెద్దపీట

**- తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి**



**హాలియా,ఆగస్టు9(ప్రజా జ్యోతి)ః** గిరిజనుల దశాబ్దాల కలలను ఆకాంక్షలను సాకారం చేసి ఆత్మగౌరవాన్ని నిలబెట్టి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తున్నదని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.ఆదివారం హాలియా పట్టణ కేంద్రంలో వైభవంగా ఉత్సాహాభరిత వాతావరణంలో జరుపుకున్న తీజ్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పాల్గొన్నారు.వేడుకల్లో భాగంగా గిరిజన సోదరిమణులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆచార వ్యవహారాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంస్కృతి ఎంతో విలక్షణమైనదని, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే తీజ్ పండుగ వారి ఐక్యతకు భక్తిశ్రద్ధలకు నిదర్శనమని పేర్కొన్నారు.గిరిజన సంప్రదాయాలు సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని,గిరిజన తండాల అభివృద్ధికి సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని పునరుద్ఘాటించారు. గిరిజన సోదరిమణులు భక్తి శ్రద్ధలతో శనగలతో నాటిన మొలకల బుట్టలను శీత్లా భవాని మాతకు నైవేద్యంగా సమర్పించి ఆటపాటలతో వేడుకలను అంగరంగ



వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్,కుందూరు వెంకట్ రెడ్డి,డిసిసి కార్యదర్శులు పోదిల కృష్ణ,సాగర్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్,సర్దార్ నాయక్, సక్రు నాయక్,కౌన్సిలర్లు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై దాడి.. 12 మంది నిందితుల వద్ద, 6,600 నగదు స్వాధీనం

**మిర్యాలగూడ, ఆగస్టు 09,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలో పేకాట స్థావరంపై దాడి చేసి 12 మంది నిందితులను అరెస్టు చేసినట్లు రూరల్ ఎస్ ఐ ఎం. లక్ష్మయ్య తెలిపారు. గ్రామంలోని కంసాలి మణెమ్మ పాత ఇంట్లో కొందరు పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో సిబ్బందితో దాడి చేయగా 12 మంది నిందితులు పట్టు పడ్డారని, వారి వద్ద రెండు మోటార్ సైకిల్, 12 సెల్ ఫోన్స్, 6,600 నగదు, గ్రౌండ్ న్యూస్ పేపర్ షీట్ స్వాధీనం చేసుకున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా చెడ్డ విరుద్ధంగా పేకాట ఆడినా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన చట్టపరమైన కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

# దిర్శనపల్లిలో ఘనంగా బోనాల పండుగ



**నూతనకల్.. ఆగస్టు 09 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో బోనాల పండుగను గ్రామస్థులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో బోనాల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ పెద్దలు, యువత, మహిళలు ఉత్సవాల నిర్వహణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండవుల లింగన్న గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# కామ్రేడ్ చిన్నపంగి లచ్చయ్య కు ఘన నివాళి

**-సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు**



**పెన్ పహాడ్ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చీదెళ్ళ గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ చిన్నపంగి లచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని ఫోటోకు పూలమాల వేసి పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండి కష్టపడుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ తనతండ్రి చూపిన బాటల్లో నడుచుకుంటూ ఎర్రజెండని వదలకుంట చివరి వరకు అదే బాటలో పయనిస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ అందరికీ ధైర్యం చెబుతూ వారు ఎందరినో కార్యకర్తలను, నాయకులను తయారు చేయటంలో, పేదలకు ఇంటి స్థలాల కొరకు పోరాడి ఇప్పించి ఇల్లు కట్టించిన గొప్ప సేవకుడు వారు లేకున్నా వారు చేసిన త్యాగాలు మరువరాని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు మడ్డి అంజిబాబు గౌడ్, మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం లో ప్రభుత్వం మార్పు అనివార్యం

**- సిపిఐ నేత బంటు వెంకటేశ్వర్లు**



**మిర్యాలగూడ, ఆగస్టు 09,( ప్రజాజ్యోతి ):**కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక పాలనకు స్వస్తి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆగస్టు 6 నుండి 14 వరకు సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్రలు,ప్రచార యాత్రల్లో భాగంగా ఆదివారంమిర్యాలగూడ జూనియర్ కాలేజీ గ్రౌండ్లో పాదచారులను కలిసి వారికి కరపత్రాలు పంపిణీ చేస్తూ,ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూకేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా, రైతు,కార్మిక వ్యతిరేక విధానాలుఅవలంబిస్తూ ముందుకు పోతున్నదన్నారు.అందుకే కేంద్రప్రభుత్వంపెరుగుతున్న నిత్యవసర సరుకులు,డీజిల్,పెట్రోల్ గ్యాస్ ధరలను అరికట్టడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ప్రతి యువకుడికిఉద్యోగాలు కల్పిస్తానని మాయమాటలు చెప్పి కల్పించకపోవడంతో నిరుద్యోగంపెరిగిందన్నారు. సార్వత్రిక విద్య, ఆరోగ్యంఅందుబాటులోకి తేవాలని,రైతులు పండించిన పంటకు కనీసం మద్దతు ధరలు చట్టబద్ధత కల్పించాలని కోరారు. మహిళా రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని, రైతుల కార్మికుల హక్కుల పరిరక్షించాలన్నారు. దేశంలో బ్యాలెట్ పేపర్ ద్వారాఎన్నికలు నిర్వహించిప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలనిడిమాండ్ చేశారు.దళిత ఆదివాసులపైజరుగుతున్న దాడులను నిలిపివేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం, జిల్లా యాదగిరి,పోలేపల్లి ఉదయ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా యశ్వంత్,ధోనేటి వెంకన్న,కార్తీక్, దర్శనం వినయ్,పోస్ట్ ఆఫీస్ రామయ్య, శ్రీనివాస్, నాగేందర్,రవి, దేవేందర్ ఎగ్బాల్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆలోచనలను పక్కదారి పట్టించడానికే వరుణ యాగం-సిపిఎం

## -యాగాల పేరుతో...ప్రజాధనం వృధా




నిడమనూరు,ఆగస్టు 09 (ప్రజాజ్యోతి): యాగాలతో వర్షాలు కురిపి ంచవచ్చని అశాస్త్రీయమైన ఆలోచన విధానాలతో ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ప్రజల సమస్యలను పక్కదారి పట్టించడానికి రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి తీరు ఉన్నదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను అన్నారు. ఆదివారం నిడమనూరు మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ యాగాలతో ప్రజలకష్టాలు తీరితే, సాంకేతికత, టెక్నాలజీ ఇంత అభివృద్ధి చెందేది కాదని, ప్రజల కష్టాలు తీరడానికి అవసరమైన చర్యలపట్ల అవగాహన కలిగి ఉండాలి తప్ప, ఎటువంటి శాస్త్రీయత లేని యాగాల వల్ల ఉపయోగం లేదని వారన్నారు. ప్రజల సెంటిమెంటును అడ్డుపెట్టుకొని ప్రభుత్వం తమ బాధ్యతనుండి తప్పుకొని, ప్రభుత్వాల పట్ల ప్రజలకున్న దురాభిప్రాయాలను, ఆలోచన విధానాన్ని పక్కదారి పట్టించడానికి ఈ సెంటిమెంట్ యాగాలు చేస్తుందనిఅధికారికంగా ప్రభుత్వం చేయాల్సిన పని కాదని వారన్నారు. ఒకవైపు నిపుణులు పర్యావరణం కారణంగా వర్షాలు పడటం లేదని చెప్పుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి యాగాల పేరుతోటి ప్రజా ధనాన్ని వృధా చేయాలని చూస్తున్నారని, కృష్ణ బేసిన్లో నికర జలాలను రాబట్టడానికి రైతులకు, తాగునీటికి కావాల్సిన నీటిని కష్టకాలంలో తెప్పించడానికి చేసిన కృషినే ప్రజలు చూస్తారు తప్ప ఇలాంటి వాటిని ప్రజలు విశ్వసించారని వారు అన్నారు. యాగంతో వర్షాలు కురిస్తే ప్రభుత్వం ఖాతాలో, ఖజానా లేనప్పుడు యాగాలు చేసి ఖజానా తెప్పించే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయవచ్చు కదా, యాగలతో, క్షుద్ర మంత్రాలతో పేరుతో ప్రజలను మూఢనమ్మకాల వైపు మళ్ళిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి నీటి నిలువల కొరకు ముందు చూపు లేదని . పర్యావరణం దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు,సిపిఎం మండల కమిటీ సభ్యులు కుంచెం శేఖర్, ముత్యాల కేశవులు, తదితరులు, ఉన్నారు.

# 16న ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభ

**నకిరేకల్ ఆగస్టు 9 ప్రజా జ్యోతి. జిల్లా ప్రతినిధి:**



నకిరేకల్: పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఈనెల 16న ప్రారంభించనున్నట్లు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే, ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్ వేముల వీరేశం తెలిపారు. ఆదివారం నకిరేకల్ పట్టణంలోని వీటీ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఎదుట ఉన్న అచల గురు మందిరంలో ఏర్పాటు చేస్తున్న కోచింగ్ సెంటర్ స్థలాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సై, కానిస్టేబుల్‌తో పాటు వివిధ రకాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో మూడు నెలల పాటు నిరంతరాయంగా ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కోచింగ్ సెంటర్ నిర్వహణకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇప్పటివరకు పేర్లు నమోదు చేసుకోని అభ్యర్థులు ఈనెల 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఉచిత కోచింగ్ అవకాశాన్ని నకిరేకల్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈనెల 16న జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని ఉద్దీపన ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ చెరుకు సతీష్ తెలిపారు. కార్యక్రమంలో పన్నాల రాఘవరెడ్డి, చౌగోని శ్రీనివాస్, లింగాల వెంకన్న, నాగులవంచ వెంకటేశ్వరరావు, వేమవరపు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులకు వెంటనే యూనిఫామ్ ఇవ్వాలి

## -మామిడి శోభన్ బాబు గౌడ్



**పెన్ పహాడ్, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా నిరుపేద విద్యార్థులకు ఉచిత స్కూల్ యూనిఫామ్‌లు పంపిణీ చేయకపోవడంపై విద్యాశాఖ అధికారుల తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఈ విషయమై ఆర్‌విఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు మామిడి శోభన్ బాబు గౌడ్ ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ అధికారుల ఉదాసీనతపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశమంతా ఎంతో గర్వంగా జరుపుకునే ఆగస్టు 15 జెండా పండుగ నాడూ పేద చిన్నారులు పాత,చిరిగిన బట్టలతోనే జాతీయ జెండా వందనానికి రావాలా? అని శోభన్ బాబు గౌడ్ నిలదీశారు. అందరిలాగే కొత్త యూనిఫామ్‌లు ధరించి మురిసిపోవాలనే ప్రభుత్వ బడి పిల్లల కళ్లల్లోని కలలను,వారి ఆత్మగౌరవాన్ని అధికారులు ఇంత అమానవీయంగా తుంచేస్తారా అని నిప్పులు చెరిగారు. కూలి పనులకు వెళ్లే పేద తల్లిదండ్రుల ఆవేదన అధికారులకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. 'మన బడి – మన బాధ్యత' అని చెప్పే ప్రభుత్వాలు, విద్యా సంవత్సరం సగం కావస్తున్నా విద్యార్థుల కనీస అవసరాలను పట్టించుకోకపోవడం విచారకరం. అధికారులు మొత్తం దుస్తులు ఇవ్వకపోయినా.. కనీసం ఒక్క జత దుస్తులైనా మొదటగా ఆగస్టు 15 లోపల అందించి చిన్నారులలో ఆనందాన్ని నింపాలని, జెండా పండుగని వారు కూడా ఒక పండుగలా జరుపుకునేలా చూడాలని శోభన్ బాబు గౌడ్ కోరారు. తక్షణమే అధికారులు స్పందించి ఆగస్టు 14వ తేదీ లోపల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం ఒక జత యూనిఫామ్‌ల పంపిణీ అయినా పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ ఇచ్చిన గడువులోగా నిర్లక్ష్యం వీడకుంటే, ఆగస్టు 15 తర్వాత విద్యార్థులు, తల్లిదండ్రులను ఉప్పెనలా సమీకరించి, జిల్లా, మండల విద్యాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని శోభన్ బాబు గౌడ్ హెచ్చరించారు.

# నేటి సమాజంలో యువత దారి ఎటు

**నాంపల్లి, ఆగస్టు, 09(ప్రజా జ్యోతి):** నేటి సమాజంలో యువత భవిష్యత్తు దిశగా ప్రభుత్వాలు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు. యువతకు అవసరమైన విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై సమగ్ర చర్యలు తీసుకోకుండా, అనవసరమైన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల యువతలో నిరాశ, నిరుద్యోగం, సోమరితనం పెరిగే ప్రమాదం ఉందని సామాజికవేత్తలు పేర్కొంటున్నారు.యువతలో పెరుగుతున్న సోమరితనం, నిరుద్యోగం, నిరాశ వంటి సమస్యలు చివరకు సమాజంలో అవినీతి, అక్రమాలు, మాదకద్రవ్యాల వినియోగం, అసాంఘిక కార్యకలాపాలు, అలజడులకు దారితీసే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. అందువల్ల యువతను సరైన మార్గంలో నడిపించేందుకు ప్రభుత్వాలు దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వాలు ఆర్భాటంగా లక్షలు వెచ్చించి ప్రాంగణ బోర్డులు మాత్రం ఏర్పాటు చేస్తున్నారు. వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి.**ఉపాధి కల్పించే నాణ్యమైన విద్య అవసరం**:యువతకు కేవలం డిగ్రీలు అందించడం కాకుండా, ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య, వృత్తి నైపుణ్యాలను అందించాల్సిన అవసరం ఉంది. విద్య పూర్తయిన వెంటనే ఉపాధి పొందేలా విద్యా ప్రణాళికల్లో అవసరమైన మార్పులు తీసుకురావాలి. పరిశ్రమలతో విద్యాసంస్థలకు అనుసంధానం పెంచి, ఉద్యోగానికి అవసరమైన ప్రాక్టికల్ నైపుణ్యాలను విద్యార్థులకు అందించాలి.**ఉపాధి, స్వయం ఉపాధికి ప్రోత్సాహం**:గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్రమం తప్పకుండా ఉద్యోగ నియామక సదస్సులు నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకురావాలి. స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాలు ప్రారంభించాలనుకునే యువతకు తక్కువ వడ్డీకే రుణాలు, సబ్సిడీలు అందించి ప్రోత్సహించాలి. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా, నిర్దిష్ట కాలపట్టికతో పూర్తి చేయాలి. నియామకాల్లో అవినీతి, అక్రమాలకు తావులేకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు వయోపరిమితి, పరీక్షలు, నియామకాల విషయంలో స్పష్టమైన విధానాలు ఉండాలి.**కోవిడ్ 2019 ప్రభావంతో ఉపాధి మార్గాలు కోల్పోయిన యువత**: కరుణ మహమ్మారి యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపింది దీంతో యువతకు అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలు ఒక్కసారిగా తగ్గిపోయాయి చిన్నచిన్న పరిశ్రమలు వ్యాపార సంస్థలు మూతపడడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కోల్పోయి రోడ్డున పడ్డారు. చదువు పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురు చూస్తూ యువతకు పరిస్థితులు మరింత క్లిష్టంగా మారాయి. ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగుల కోత, వేతనాలు తగ్గింపు, ఉపాధి నుంచి తొలగింపుతో చాలా మంది ఆర్థిక ఇబ్బంది ఎదుర్కొన్నారు. కోవిడ్ ప్రభావంతో యువత మానసిక శారీరక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దేశం ఆర్థికంగా ఎంతో నష్టపోయింది. యువతకు ఉపాధి కల్పించే మార్గాలు చేపట్టాలి. స్మార్ట్ ఫోన్లపై అధిక టైం కేటాయింపు.**మానసిక, శారీరక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి**:విద్య, ఉద్యోగం, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా యువతలో ఒత్తిడి పెరుగుతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రతి మండలం, పట్టణం, డివిజన్ స్థాయిలో ఉచిత కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి.అలాగే ప్రతి గ్రామం, పట్టణంలో వ్యాయామశాలలు, క్రీడా మైదానాలు, యువజన కేంద్రాలను ఏర్పాటు చేసి యువతను క్రీడలు, వ్యాయామం వైపు ప్రోత్సహించాలి. మద్యం, డ్రగ్స్ వంటి వ్యసనాలకు యువత బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలతో పాటు అక్రమ మాదకద్రవ్యాల సరఫరాపై కఠినమైన చర్యలు తీసుకోవాలి.**నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి**,:యువతను కేవలం ఉద్యోగాల కోసం ఎదురు చూసే స్థితిలో కాకుండా, సమాజ నిర్మాణంలో భాగస్వాములుగా తీర్చిదిద్దాలి. సామాజిక సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధి, రక్తదాన శిబిరాలు, ప్రజా అవగాహన కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చేయాలి.స్థానిక సంస్థల్లో యువతకు మరిన్ని అవకాశాలు కల్పించి, వారి నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించాలి.యువతలో ఉన్న ఆలోచనా శక్తి, సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి వినియోగించే విధంగా ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించాలి.**ఉపాధి మార్గాలు లేక పెడదారి పడుతున్న యువత** : నేడు యువత డిగ్రీలు, పీజీలు పూర్తి చేసి తమ స్థాయికి తగ్గట్టు ఉపాధి దొరకక నిరుత్సాహపడుతూ పెడదారి పడుతున్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ ప్రభావం, ప్రేమ, డ్రగ్స్, మాధక ద్రవ్యాలు వైపు మొగ్గుచూపుతున్నారు. ఆర్థికంగా పై చదువులు చదువుకోలేక నానా అవస్థలు పడుతూ ఉన్న దాంతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.**యువతే దేశ భవిష్యత్తు...నేటి యువత రాజకీయ ప్రవేశం చేయాలి**: యువతకు సరైన దిశానిర్దేశం, నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తే వారు దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలరు. అందువల్ల యువతను సమస్యగా కాకుండా దేశానికి ఉన్న గొప్ప మానవ వనరుగా చూడాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వాలు యువతకు అవసరమైన విధానాలను రూపొందించి, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలి. యువతకు అవకాశాలు కల్పించడం అంటే కేవలం ఒక తరాన్ని అభివృద్ధి చేయడం కాదు.. దేశ భవిష్యత్తును బలోపేతం చేయడం. ఉన్న ఉపాధి మార్గాలను ఎంచుకొని తృప్తిపడాలి. ఉపాధి కోసం అన్వేషించు... విజయం సాధించు...

# ముఖ్యమంత్రి నాగార్జునసాగర్ పర్యటనను అడ్డుకుంటాం

**-జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ సభ్యుడుగోలి సైదులు**
**- ఎస్‌సీ వర్గీకరణ రద్దు చేయాలని మాల మహానాడు డిమాండ్**
**- ఎస్సీ వర్గీకరణ రోస్టర్ విధానంపై ప్రభుత్వానికి మాల మహానాడు హెచ్చరిక**
**-పోలీసు నియామకాల ఫలితాల ప్రకటన నిలిపివేయాలని విజ్ఞప్తి**
**-మాల సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై తమ నిరసనను తెలియజేయాలి**
**-మాలలకు అన్యాయం జరిగితే సహించేది లేదు- ఎన్ ఎస్ సి సభ్యుడు గోలి సైదులు**



**నల్గొండ ఆగస్టు 9,(ప్రజా జ్యోతి ):** నాగార్జునసాగర్‌లో ఆగస్టు 10న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నిరసన చేపట్టి అడ్డుకుంటామని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు గోలి సైదులు ప్రకటించారు. చేవెళ్ల ఎస్సీ--ఎస్టీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీల మేరకు ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతానికి పెంచలేదని, ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానం వల్ల మాల సామాజిక వర్గానికి విద్య, ఉద్యోగ అవకాశాల్లో నష్టం జరిగిందని ఆయన ఆరోపించారు. వర్గీకరణనిర్ణయాన్ని పునఃసమీక్షించి, మాలలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, ఇటీవల విడుదలైన పోలీసు శాఖ ఎస్సై, కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో రోస్టర్ విధానంపై తమ అభ్యంతరాలు పరిష్కరించే వరకు ఫలితాలను ప్రకటించవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి నాగార్జునసాగర్‌కు రానున్న సందర్భంగా మాల సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై తమ నిరసనను తెలియజేయాలని గోలి సైదులు పిలుపునిచ్చారు. విద్య, ఉద్యోగ హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీ ఎస్ ఆదేశాల మేరకు డ్రగ్స్

# అక్రమ రవాణాపై యాదాద్రి-భువనగిరి పోలీసుల భారీ ఆపరేషన్

**-బీబీనగర్ పోలీసులుఎస్ ఓ టి సంయుక్త ఆపరేషన్‌లో నలుగురు నిందితుల అరెస్ట్**



**బీబీనగర్ ఆగస్ట్ 9(ప్రజాజ్యోతి):** రూ.54 కోట్ల విలువైన 27 కిలోల మెఫెడ్రోన్ స్వాధీనం,యాదాద్రి-భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీ ఎస్ ఆదేశాల మేరకు,జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ తయారీ, రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా బీబీనగర్ పోలీసులు మరియు,ఎస్ ఓ టి యాదాద్రి- భువనగిరి పోలీసులు సంయుక్తంగా భారీ ఆపరేషన్ నిర్వహించారు. ఈఆపరేషన్‌లో 27 కిలోల నిషేధిత,మెఫెడ్రోన్ డ్రగ్‌ను, సుమారు రూ.54 కోట్ల విలువైన మాదకద్రవ్యాన్ని స్వాధీనం చేసుకుని, అక్రమ రవాణాకు పాల్పడుతున్ననలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు 08.08.2026న కొండ మడుగు గ్రామ శివారులో ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా,ఎం హెచ్ -49-సి డబ్ల్యూ -1313 నంబర్ గల ఫార్చ్యూనర్ కారును పోలీసులు,అడ్డుకుని తనిఖీ చేశారు. వాహనంలో 27 కిలోల మెఫెడ్రోన్‌తో పాటు డ్రగ్ తయారీలో ఉపయోగించే సుమారు,40 కిలోల అసిటోన్ లిక్విడ్ గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఏ,1,చేతన్ మధుకర్ మెష్రామ్,వయస్సు 49 సంవత్సరాలు, నాగ్‌పూర్, మహారాష్ట్ర. పాత్ర డ్రగ్ తయారీకి ఆర్గనైజర్‌మరియుఆర్థికసహకారంఅందించినవ్యక్తి. ఏ2. ముజామల్‌హక్‌వయస్సు,25సంవత్సరాలుమారిగావ్,అస్సాం. పాత్ర:డ్రగ్‌తయారీలో సహకరించిన వ్యక్తి. ఏ 3,ఆకాశ్ అశోక్ గవాండే,వయస్సు31సంవత్సరాలు,నాగ్‌పూర్,మహారాష్ట్ర. పాత్ర:డ్రగ్ అక్రమ రవాణాలో సహకరించిన వ్యక్తి. ఏ,4. ఉపద్రష్ట రమణ మూర్తి, వయస్సు 65 సంవత్సరాలు, చందానగర్, హైదరాబాద్. పాత్ర: వేటుకూరి ల్యాబ్స్ ఇన్‌చార్జిగా వ్యవహరించిన వ్యక్తి. **పరారీలో ఉన్న నిందితులు:**ఏ 5.ఎం.డి. అయూబ్ అలీ -- అస్సాం,ల్యాబ్ ఏర్పాటు, ముడి పదార్థాల సమీకరణ మరియు కెమిస్ట్‌ను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర. ఏ 6. చందా ప్రదీప్ ఠాకూర్ -- నాగ్‌పూర్‌డ్రగ్ పెడ్లర్.ఏ7,గోపాల్ సిర్పట్ పటేలియా -- నాగ్‌పూర్‌డ్రగ్ పెడ్లర్. ఏ,8,యేటుకూరి రామరాజు వేటుకూరి ల్యాబ్స్ యజమాని, పీర్జాదిగూడ, మేడిపల్లిల్యాబ్ యజమాని. పరారీలో ఉన్న నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేకబృందాలతోగాలింపుచర్యలు కొనసాగుతున్నాయి. స్వాధీనం చేసుకున్నవి:27 కిలోల మెఫెడ్రోన్ -- సుమారు రూ.54 కోట్ల విలువ40 కిలోల అసిటోన్ లిక్విడ్06 సెల్‌ఫోన్లుఎం హెచ్ -49-సి డబ్ల్యూ 1313 నంబర్ గల ఫార్చ్యూనర్ కారు,వేటుకూరి ల్యాబ్స్‌లోని రియాక్టర్, సెంట్రిఫ్యూజ్ మరియు ఇతర డ్రగ్ తయారీ పరికరాలు**కేసు వివరాలు:**నిందితులను విచారించగా,



05.08.2026 నుంచి 07.08.2026 వరకు కొండమడుగు గ్రామంలోని వేటుకూరి,ల్యాబ్స్‌లో ఇతర సహచరుల సహకారంతో మెఫెడ్రోన్‌ను అక్రమంగా తయారు చేసినట్లు వెల్లడించారు. తయారు చేసిన డ్రగ్‌ను కొండమడుగు నుంచి నాగ్‌పూర్‌కు తరలించి అక్కడ పంపిణీ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లువిచారణలో తేలింది. నిందితుల సమాచారం మేరకు పోలీసులు వేటుకూరి ల్యాబ్స్‌కు వెళ్లి తనిఖీ చేయగా,డ్రగ్ తయారీలో ఉపయోగించిన రియాక్టర్ సెంట్రిఫ్యూజ్ తదితర పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన అనంతరం కంపెనీని చట్ట ప్రకారం సీజ్ చేయడానికి చర్యలు తీసుకో బడతాయి. ఈ మొత్తం ఆపరేషన్‌నుఎన్,డి,పి,ఎస్ చట్టంలోని నిబంధనలను పాటిస్తూ,పంచుల సమక్షంలో మరియు చట్టపరమైన విధానాలను అనుసరిస్తూ నిర్వహించారు. అరెస్ట్ చేసిన నిందితులను కోర్టులో హాజరుపరచగా, తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. **ఎస్పీఅక్షాన్ష్‌యాదవ్‌ఐపీఎ్ సందేశం:**"యాదాద్రి-భువనగిరి జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ తయారీ,రవాణా మరియు విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటాను యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం మనందరి బాధ్యత. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలి. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాంఈ ఆపరేషన్ లో బి.శ్రీనివాస్ నాయుడు,ఎస్,డి,పి ఓ యాదాద్రి డివిజన్, ఇన్‌చార్జ్ భువనగిరి డివిజన్‌వారిప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగింది. ఆపరేషన్‌లోటి.ప్రవీణ్ బాబు,ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్,ఎస్ ఓ టి యాదాద్రి భువనగిరి, ఎం.ప్రభాకర్ రెడ్డి,ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్,కృష్ణయ్య, ఎన్,రమేష్ ఎస్‌ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం యాదాద్రి- భువనగిరి పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారుఎస్పీ అక్షంక్ష్ యాదవ్ ఐపీఎస్

# దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకం

**-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**





**మిర్యాలగూడ, ఆగస్టు 09,( ప్రజాజ్యోతి ):** దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్ర చాలా కీలకమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్‌ఆర్ )అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో,రాజీవ్ చౌక్ వద్ద యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి అనంతరం యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్మించ డంలో యువత పాత్ర అత్యంత కీలకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు,ప్రజాస్వామ్య విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. యువతకు విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సేవా రంగాల్లో మరిన్ని అవకాశాలుకల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఐకమత్యంతో ప్రజా సమస్యలపైపోరాడుతూ, యువత మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరంపనిచేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు షేక్ హాజరుద్దీన్ , కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలకృష్ణ , నూకల వేణుగోపాల్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ లుమోయిజ్ , కోడిరెక్క ఇంద్ర కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు , యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి**

**తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులు వట్టం ఉపేందర్ డిమాండ్**

**కొత్తగూడ ఆగస్టు 9 ప్రజాజ్యోతి** మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) మండల కమిటీ మరియు ఆదివాసి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక గాంధీనగర్ గ్రౌండ్ నుండి ఆదివాసీల సాంస్కృతిక సంప్రదాయాలతో ప్రారంభమైన భారీ ర్యాలీ కొత్తగూడ సెంటర్‌కు చేరుకుంది. అక్కడ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, ప్రొఫెసర్ బియ్యాల జనార్దన్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుమ్రం భీమ్ విగ్రహం వద్దకు చేరుకుని, తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులు వట్టం ఉపేందర్ జెండా ఆవిష్కరణ చేసి కుమ్రం భీమ్‌కు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వట్టం ఉపేందర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలను అన్ని రంగాలలో తీవ్రంగా అణచివేస్తూ అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు. 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంత చట్టాలు, హక్కులు, జీవోలు అమలు కాకపోవడం వల్ల ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చట్టాల అమలు లోపంతో ఏజెన్సీ ప్రాంత యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో ఐటీడీఏ లను మరింత బలోపేతం చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీల సాగులో ఉన్న సుమారు 8 లక్షల ఎకరాల పోడు భూములకు తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.